# యుఐడి నంబర్ / ఆధార్ కార్డుపై బహిరంగ చర్చ

**30 జులై 2011**

**సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్**

**సంయుక్త నిర్వహణ**

**డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ**

**నేషనల్ అలయెన్స్ ఆఫ్ పీపుల్స్ మూమెంట్స్**

**&**

**హ్యూమన్ రైట్స్ లా నెట్ వర్క్**

## యుఐడి ఆధార్ నెంబరు బహిష్కరణకు హైదరాబాద్ డిక్లరేషన్

**యు**ఐడి / ఆధార్ కార్డులపై హైదరాబాద్‌లో సమావేశం జరిగింది. హైదరాబాద్ పౌరులం దేశంలోని వివిధ ప్రాంతాల పౌరులతో కలిసి ఆధార్ కార్డులకు వ్యతిరేకంగా నిరసనగళాన్ని విన్పించబోతున్నాం. ఈ కార్డులు వ్యక్తిగత స్వేచ్ఛను హరించేవిగా, బలవంతపు చర్యగా, కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలుగా వుండడం వల్ల భారతదేశపు పౌరులమైన మేము వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారత్ అగ్రరాజ్యాల నిఘా నేత్రాల కిందకు వెళ్ళబోతోందని విశ్వసిస్తున్నాం. వ్యక్తిగత స్వేచ్ఛకు, దేశసార్వభౌమత్వానికి, భద్రతకు ఈ కార్డులు హాని కలిగిస్తాయని భావిస్తున్నాం.

ప్రస్తుతం జారీ చేస్తున్న యుఐడి/ఆధార్ కార్డుల వెనుక ప్రజలను భయపెట్టే అనేక అంశాలను వివరిస్తున్నాం.

మొదట ఈ కార్డులను స్వచ్ఛందమైనవని, నిర్బంధమేదీ లేదని చెప్పారు. మొదటి బిల్లును రూపొందించినప్పుడు ఉన్న నిబంధనలు ఇప్పుడు ఏకు మేకులా పరిణమించాయి. వంటగ్యాస్ కనెక్షన్ తీసుకోవాలన్నా, రేషన్‌కార్డు పొందాలన్నా ఆధార్ కార్డు ఉండాల్సిందేనంటున్నారు. ఎన్ఆర్ఇజిఎ పథకం కింద దినసరి కార్మికుడిగా పనిచేయాలన్నా ఆధార్ ద్వారా గుర్తింపును నిరూపించుకోవలసిందే. ప్రభుత్వం ఇచ్చిన ఓటరు కార్డులు, రేషన్ కార్డులు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్సు పౌరుల గుర్తింపు విషయంలో ఎందుకూ పనికిరానివైపోతున్నాయి. ఈ దేశంలో పౌరుల గుర్తింపునకు ఆధార్ కార్డు ఒక్కటేనన్నట్టు ఉంది. ఇది ఈ దేశ పౌరులందరికీ అవమానకరం, విచారకరం.

ఆధార్ ప్రాథమికంగా బయోమెట్రిక్, వ్యక్తుల కళ్ళు, వేలిముద్రల ఆధారంగా రూపొందుతున్నది. యుఐడి ఆధార్ ప్రాజెక్టులోని అత్యంత అసహ్యకరమైన, భరించరాని అంశమిది. భారత పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తిగత గౌరవం, గోప్యతలకు ఇది భంగకరం. సాధారణంగా నేరస్థులు, టెర్రరిస్టులకోసం ఉపయోగించే పద్ధతిని ఈ దేశపు సామాన్య పౌరులపై ప్రయోగిస్తున్నారు. బ్రెచిటియన్ పేరడీలాగా ఈ దేశం, ఈ రాజ్యం ప్రజలపై విశ్వాసాన్ని కోల్పోయిందా? తన పౌరులందరూ నేర చరిత్రగల వారని అనుమానిస్తోందా?

బయోమెట్రిక్ డేటా ఆధారంగా ప్రజలకు గుర్తింపు కార్డులు ఇవ్వడాన్ని మహాత్మాగాంధీ ఆనాడే వ్యతిరేకించారు. నేషనల్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా బిల్లు, 2010 ద్వారా ఏర్పడిన యునిక్ ఐడెంటిడీ (యుఐడి) నంబర్ / ఆధార్ నంబర్ ప్రాజెక్టును దాని వెనుక జరిగిన మతలబుల గురించి జస్టిస్ విఆర్ కృష్ణఅయ్యర్ నాయకత్వంలోని 17 మంది ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రకటన జారీ చేశారు. ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యుఐడి) కి వ్యతిరేకంగా పౌర ప్రకటన, ప్రపంచబ్యాంకు కనుసన్నల్లో ప్రభుత్వం తీసుకున్న చొరవ, యుఐడి అథారిటీ ఆఫ్ ఇండియాకు, ప్రణాళికా సంఘానికి ఇచ్చిన లీగల్ నోటీసులు, రామ్‌జెఠ్మలానీ వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు జులై 4, 2011లో ఇచ్చిన తీర్పు 'జీవించే హక్కు' వంటిదే 'వ్యక్తిగత గోప్యతా హక్కు' కూడా అని తీర్పు ఇచ్చింది. బ్రిటన్ వంటి దేశాల్లో ఇటువంటి ప్రాజెక్టును నిలిపివేయడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని యుఐడి నంబర్ / ఆధార్ నంబర్ ప్రాజెక్టును బహిష్కరించవలసిందిగా భారత ప్రజలకు, పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

- యుఐడి ప్రాజెక్టు ఆమోదయోగ్యమైన న్యాయసూత్రాలకు, రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు వ్యతిరేకం.
- భారత రాజ్యాంగంలోని 21వ అధికరణం కింద లభించే జీవించే హక్కుకు, వ్యక్తిగత స్వేచ్ఛకు యుఐడి/ ఆధార్ నంబర్ ప్రాజెక్టు విఘాతం కల్పిస్తుంది.
- ఈ ప్రాజెక్టుకు రాజ్యాంగ, న్యాయ, ప్రజాస్వామిక ప్రాతిపదిక పునాది లేవు. అందువల్ల యుఐడి / ఆధార్ నంబర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా శాసన ఉల్లంఘన పౌర ఉద్యమంలో చేరవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నాం.
- గోప్యంగా ఉండాల్సిన, బయటి వ్యక్తులకు అందితే హానికరంగా మారే బయోమెట్రిక్, వ్యక్తిగత డేటాను అనేక ప్రైవేటు సంస్థలకు భారత ప్రభుత్వం అప్పగించింది. దీనిని తక్షణం నిలిపివేసి ఆ కాంట్రాక్టులను రద్దు చేయాలి.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యుఐడి అథారిటీతో చేసుకున్న అవగాహనా ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలి.

- ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు సంస్థలు, సొసైటీలు, ట్రస్టులను యుఐడి/ ఆధార్ నంబర్ ప్రాజెక్టుకు రిజిస్ట్రార్లుగా నియమిస్తూ చేసుకున్న ఒప్పందాలను యుఐడి అధారిటీ రద్దు చేసుకోవాలి.
- అమెరికా రక్షణ, నిఘా శాఖలకు ఇదేవిధమైన సేవలు అందిస్తున్న యాక్సెంచర్, ఎల్ –1 ఐడెంటిటీ సొల్యూషన్స్ వంటి యుఐడి అధారిటీ ఒప్పందం కుదుర్చుకోవడం మమ్మల్ని కలవరపరుస్తోంది. ఇది దేశ సార్వభౌమత్వానికి, భద్రతకు భంగం కలిగించవచ్చేమోనన్న ఆందోళన కలిగిస్తోంది.

సంతకాలు చేసినవారు :

- Abdul Faheem, All India Jamaitul Qureshi Action Committee, Hyderabad
- Babu Rao.K, NAPM, Hyderabad
- Bapujeerao J, APVVU, Hyderabad
- Chinna Narsamma, Pastapur, Zaheerabad, Medak District
- Giridhar Babu A, Begumpet, Hyderabad
- Gopal Krishna, CFCL, Hyderabad
- Habeeb Mustafa, St Marys Junior College, Hyderabad
- Ilyas Rahman MD, Hyderabad
- Jayasri C, Ramakrishnapuram, Hyderabad
- Krishnaiah. B, Member, Vidya Ashram, Hyderabad
- Lalita, Cova, Charminar, Hyderabad
- Mallesh, HMTV, Hyderabad
- Mohan Reddy, Freelance
- Mohd Fatha Mohd, Advocate, Hyderabad
- Murali Krishna, Advocate, Hyderabad
- Muralidhar R, Hyderabad
- Nagalatha S, Journalism of AP College, Hyderabad
- Padmasri P, Hyderabad
- Parvathi R, APSA, Padmarao Nagar, Hyderabad
- Parvati R, PSA, Padmaraonagar, Secunderabad

- Prasad M, Pastapur, Zaheerabad, Medak District
- Raheem, Hyderabad
- Raju M, Aids Awareness Action Association, Jiyaguda, Hyderabad
- Rama Krishna B, NAPM, Hyderabad
- Ramana M V, Hyderabad
- Ramulu S, Uppal, Hyderabad
- Sai Kumar K N, Hyderabad
- Saraswathi Rao, Hyderabad
- Saraswati, NAPM, Hyderabad
- Satheesh P V, Deccan Development Society, Hyderabad
- Shakeel M A, Advocate, HRLN, Hyderabad
- Shyamala M, Hyderabad
- Subba Rao P V, Malkajgiri, Secunderabad
- Sujatha C, CCC, Hyderabad
- Sujatha, Hyderabad
- Surendra Babu P, DBF, Hyderabad
- Veeraswamy K, CRWDS, Hyd
- Veeraswamy, CRWDS, Hyderabad
- Yellaiah N, Aman Vedika, Hyderabad